గుండెపోటుతో కార్మికుడి మృతి

శ్రీరాంపూర్, డిసెంబర్ 27 : శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో విధులు నిర్వహిస్తున్న విలాసారపు శ్రీనివాస్ బుధవారం గుండె పోటుతో మృతి చెందారు. వర్క్‌షాప్‌లో విధి నిర్వాహణలో ఉన్న సమయంలో జనరల్ మజ్దూర్ కార్మికుడు విలాసారపు శ్రీనివాస్ ఒక్క సారిగా కుప్పకూలాడు. దీంతో దవాఖానకు తరలిస్తుండగా శ్రీనివాస్ మృతి చెందినట్లు తోటి కార్మికులు తెలిపారు. శ్రీనివాస్ స్థానిక ఆర్కే 6 గుడిసెల్లోని గణేశ్‌నగర్‌లో నివాసముంటున్నారు. ఆర్కే 6గని నుంచి డిప్యూటేషన్‌పై ఏరియా వర్క్ షాప్‌లో విధులు నిర్వహిస్తున్నారు. కార్మికుడి మృతితో వర్క్‌షాపులో విషాదఛాయలు అలుముకున్నాయి. కార్మికుడు మృతిపై జీఎం సంజీవరెడ్డి విచారం వ్యక్తం చేశారు.

మెరిట్ జాబితా ప్రదర్శన

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 27 : జిల్లాలోని భీమిని, తాండూరు కేజీబీవీలలో ఖాళీగా ఉన్న రెండు ఏఎన్ఎం పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ జాబితాను ఈ నెల 28న డీఈవో కార్యాలయంలో ప్రదర్శిస్తున్నట్లు డీఈవో యాదయ్య తెలిపారు. జాబితాపై అభ్యంతరాలుంటే ఈ నెల 30వ తేదీలోపు అప్పీలు చేయవచ్చని తెలిపారు.

నేటితో ముగియనున్న గడువు

బెల్లంపల్లి, డిసెంబర్ 27: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో ఖాళీగా ఉన్న రెండు లెక్చరర్ పోస్టులకు గురువారం సాయంత్రం నాలుగు గంటలలోపు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ టీ.ఎస్.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. కామర్స్ (టాక్సేషన్), ఇంగ్లిష్ సబ్జెక్ట్‌లో ఒక్కో పోస్టు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. సంబంధిత సబ్జెక్ట్‌లో నెట్/స్లెట్/సెట్/పీహెచ్‌డీ అర్హత ఉన్న వారికి ప్రథమ ప్రాధాన్యం ఉంటుందని వెల్లడించారు. పీజీలో 55 మార్కులతో ఉత్తీర్ణులై, డిగ్రీ స్థాయిలో బోధన అనుభవం ఉండాలని పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ నెల 30న మధ్యాహ్నం రెండు గంటల నుంచి కళాశాలలో డెమో, ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఆధార్ కార్డు, విద్యా సంబంధిత రీజినల్ సర్టిఫికెట్లతో హాజరు కావాలని ప్రిన్సిపాల్ సూచించారు.

భజన కార్యక్రమం

చెన్నూర్ టౌన్, డిసెంబర్ 27 : దత్త జయంతిని పురస్కరించుకొని చెన్నూర్‌లో స్థానిక షిర్డీ సాయిబాబా ఆలయంలో మంగళవాం రాత్రి నిర్వహించిన భజన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు కసోజ్జల ఓంకార్ శర్మ, జక్కేపల్లి హిమాకర్ శర్మ, నాగేశ్వర్ రావు, శ్రీరాంభట్ల రాజేందర్ కుటుంబ సభ్యులు విశ్వకర్మ బృందం సభ్యులున్నారు.

సప్తాహం సంపూర్ణం

పారాయణం చేస్తున్న మహేశ్వర్ శర్మ

చెన్నూర్ టౌన్, డిసెంబర్ 27 : చెన్నూర్ పట్టణంలోని శివాలయంలో బ్రహ్మశ్రీ వేమారపు మహేశ్వర్ శర్మ ప్రవచిస్తున్న దత్త చరిత్ర సప్తాహ పారాయణం ముగిసింది. ఇందులో భాగంగా బుధవారం ఫలశ్రుతి నిర్వహించారు. భక్తులు మొదటి రోజు తమ కొబ్బరి కాయల ముడుపులను ఆయా భక్తులకు అందజేశారు. అనంతరం తీర్థ ప్రసాదం, అన్నప్రసాద వితరణ చేశారు.

29న జిల్లా జట్ల ఎంపిక

శ్రీరాంపూర్, డిసెంబర్ 27 : ఈ నెల 29న శుక్రవారం శ్రీరాంపూర్ ప్రగతి స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా జూనియర్స్ బాల, బాలికల కబడ్డీ జట్ల ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి రాంచందర్ పేర్కొన్నారు. జిల్లా జట్టు 11 జనవరి 14 వరకు 2024 సిద్దిపేట్ జిల్లా గజ్వేల్‌లో జరిగే 49వ రాష్ట్ర స్థాయి కబడ్డీ జూనియర్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. 2004 సంవత్సరం జనవరి తర్వాత జన్మించిన విద్యార్థిని, విద్యార్థులు హాజరు కావాలని కోరారు. బాయ్స్ 70 కేజీలు, బాలికలు 65 కేజీల బరువు ఉన్నవారు అర్హులని తెలిపారు. ఆధార్‌కార్డుతో పాటు 100 రూపాయల ఎంట్రీ ఫీజుతో పోటీలకు హాజరు కావాలని కోరారు. పోటీలను కబడ్డీ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు ప్రారంభిస్తారని తెలిపారు.

జైపూర్ : ఇందారం ఓపెన్‌కాస్ట్‌పై ఓటుహక్కు వినియోగించుకుంటున్న కార్మికులు

తాండూర్: బీపీఏ ఓసీపీ-2 లో ఓటు వేస్తున్న మహిళా ఉద్యోగులు

మందమర్రి: ప్రచారం చేస్తున్న యూనియన్ల నాయకులు

ప్రశాంతంగా గుర్తింపు సంఘం ఎన్నికలు

శ్రీరాంపూర్, డిసెంబర్ 27: సింగరేణిలో బుధవారం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు శ్రీరాంపూర్ డివిజన్‌లో ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై 5 గంటల వరకు కొనసాగింది. శ్రీరాంపూర్ ఏరియాలో జరిగిన 7వ దఫా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో 93 శాతం ఓటింగ్ జరిగింది. శ్రీరాంపూర్ ఏరియాలోని 8గనులు, 7 డిపార్ట్‌మెంట్లలో మొత్తంగా 9,127 ఓటర్లు ఉన్నారు. 8491 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 93 శాతం మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 15 బూత్‌లలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. 80 మంది సిబ్బంది ఎన్నికలు నిర్వహించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. జైపూర్ ఏసీపీ మోహన్ సందర్శించారు. ఆర్కే 7గనిలో 1416 ఓట్లకుగాను 1319, ఆర్కే న్యూటెక్‌లో 692కి గాను 649 ఓట్లు, ఓసీపీలో 576కి గాను 555, ఆర్కే 6గనిలో 893 మందికి గాను 821, ఎస్ఆర్పీ 1లో 706 ఓట్లకు 672, ఎస్ఆర్పీ 3, 3ఏలో 1282కి గాను 1190, ఐకే 1ఏ గనిలో 1217కు గాను 1111, సీహెచ్‌పీలో 163కు 152, ఎస్ఆర్పీ ఎస్అండ్‌పీసీ, జీఎం ఆఫీస్ డిపార్ట్‌మెంట్లలో 828కి 779, ఆర్కే 5బీ గనిపై 800కు 726, ఆర్కే 5గనిలో 490కు గాను 456 ఓట్లు పోలయ్యాయి. జైపూర్ ఎస్టీపీపీలో 64కు 61 ఓట్లు పోలయ్యాయి. శ్రీరాంపూర్ ఏరియా ఎన్నికల ఇన్‌చార్జిగా ఆర్డీవో రాములు వ్యవహరించారు. శ్రీరాంపూర్ ఇన్‌చార్జి జీఎం సంజీవరెడ్డి, డీవైజీఎం అరవిందరావు పర్యవేక్షించారు. బందోబస్తును జైపూర్ ఏసీపీ మోహన్, శ్రీరాంపూర్ సీఐ రమేశ్, ఎస్ఐ రాజేశ్‌తో కలిసి పరిశీలించారు. గనుల ఎదుట ఎన్నికల బ్యాలెట్ నమూనాను పట్టుకొని ఐఎన్‌టీయూసీ, టీబీజీకేఎస్, ఏఐటీయూసీ, హెచ్ఎంఎస్, బీఎంఎస్, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు ప్రచారం చేశారు. కేంద్రాలను ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు, ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి జనక్‌ప్రసాద్, టీబీజీకేఎస్ కేంద్ర ఉపాధ్యక్షుడు అన్నయ్య, మల్లారెడ్డి, ఏరియా చర్చల ప్రతినిధులు పెట్టం లక్ష్మణ్, బ్రాంచ్ కార్యదర్శి పానగంటి సత్తయ్య, మాజీ ఉపాధ్యక్షుడు బండి రమేశ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి తొంగల రమేశ్, నాయకులు భాస్కర్, రాజునాయక్, అన్వేశ్, ఐఎన్‌టీయూసీ కేంద్ర ఉపాధ్యక్షుడు

శ్రీరాంపూర్ : పోలింగ్ కేంద్రంలో ఓటింగ్ సరళిని పరిశీలిస్తున్న జీఎం సంజీవరెడ్డి

కాసిపేట : కాసిపేట గనిపై బారులు తీరిన కార్మికులు

శంకర్‌రావు, కుమారస్వామి, ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి బాజీసైదా, ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు, సీఐటీయూ కార్యదర్శి భాగ్యరాజు, బీఎంఎస్ కార్యదర్శి నాతాడి శ్రీధర్‌రెడ్డి, ఐఎఫ్‌టీయూ ఉపాధ్యక్షుడు బ్రహ్మానందం సందర్శించి ఓటింగ్ సరళిని పరిలించారు. అన్ని గనులపై యూనియన్ నాయకులు గేట్ ఎదుట ఉండి వారి వారి యూనియన్ గుర్తులు చూపిస్తూ ఓటు వేసి గెలిపించాలని ప్రచారం నిర్వహించారు.

మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే

మంచిర్యాల అర్బన్/శ్రీరాంపూర్, డిసెంబర్ 27 : మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్ రావు సింగరేణి ఎన్నికలను పరిశీలించేందుకు గనులపై తిరుగుతూ వెళ్తుండగా ఆర్కే 6 గని వద్ద ఓ కార్మికుడు ఫిట్స్ వచ్చి రోడ్డుపై పడిపోయాడు. ఇది గమనించిన ఎమ్మెల్యే వెంటనే కారు దిగి కార్మికుడు వెంకటేశ్ వద్దకు వెళ్లి చేతిలో తాళం చెవులు పెట్టి, తలకు గాయం కాగా కట్టుకట్టి వెంటనే తన వెనకాల ఉన్న పోలీసు వాహనంలో సమీప సింగరేణి దవాఖానకు తరలించారు. వైద్యుడితో మాట్లాడి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.

మందమర్రిలో..

మందమర్రి, డిసెంబర్ 27: సింగరేణి మందమర్రి ఏరియాలో బుధవారం గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఏరియాలో నాలుగు భూగర్భ గనులు, రెండు ఓసీలతో పాటు వివిధ విభాగాలలో 4,835 మంది కార్మికులు ఉన్నారు. 4515 మంది ఓటు హక్కును వినియోగించుకోగా 93.40 శాతం పోలింగ్ నమోదైంది.

గనుల పైన కార్యాలయాలు, క్యాంటీన్లలో 11 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పలు పోలింగ్ కేంద్రాలను బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య, మందమర్రి సీఐ గట్ల మహేందర్ రెడ్డి, ఎస్ఐ చంద్రకుమార్‌తో కలిసి పరిశీలించారు.

కాసిపేటలో ప్రశాంతంగా పోలింగ్...

కాసిపేట, డిసెంబర్ 27 : కాసిపేట 1వ గనిలో రెండు పోలింగ్ బూత్‌లు, కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో రెండు పోలింగ్ పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. కాసిపేట 1వ గనిలో 1204, కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో 732 మంది ఓటర్లు ఉండగా కాసిపేట 1వ గనిలో బూత్ నంబర్ 3లో 540 ఓట్లు పోలవగా 88.09 శాతం పోలింగ్ నమోదైంది. బూత్ నంబర్ 4లో 551 ఓట్లు పోల్ కాగా 93.33 శాతం పోలింగ్ నమోదైంది. కాసిపేట 2 ఇంక్లైన్ గనిలో బూత్ నంబర్ 5లో 305 ఓట్లు పోల్ కాగా 91.32 పోలింగ్ నమోదైంది. బూత్ నంబర్ 6లో 365 ఓట్లు పోలు కాగా 91.71 శాతం పోలింగ్ నమోదైంది. పోలింగ్ కేంద్రాలను బెల్లంపల్లి ఏసీపీ పంతాటి సదయ్య, ఎస్ఐలు గంగారాం, ఆంజనేయులు, కల్యాణం నరేశ్ పరిశీలించారు.

బీపీఏ ఓసీపీ-2లో..

తాండూర్, డిసెంబర్ 27 : సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో భాగంగా బెల్లంపల్లి ఏరియా తాండూర్ మండల పరిధిలోని బీపీఏ ఓసీపీ-2 క్యాంటీన్‌లో పోలింగ్ బూత్‌ను ఏర్పాటు చేశారు. 96 ఓట్లకు గాను 93 మంది ఓటు హక్కు వినియోగించుకోగా 97 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. రిటర్నింగ్ అధికారి జగన్నాథ్ మహంతి, లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి జగదీశ్, సింగరేణి ఎస్వోటూ జీఎం నరేందర్, ఎన్నికల అధికారులు సదానందం, మసూద్, హుస్సేన్, యశ్వంతరావు రాజకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఇందారంలో..

జైపూర్, డిసెంబర్ 27: సింగరేణి వ్యాప్తంగా బుధవారం నిర్వహించిన గుర్తింపు సంఘం ఎన్నికలు శ్రీరాంపూర్ డివిజన్‌లోని ఇందారంఖని, ఇందారం ఓపెన్‌కాస్టు, సింగరేణి థర్మల్ విద్యుత్‌కేంద్రంలో ప్రశాంతంగా ముగిశాయి. ఇందారం గనిపై ఏర్పాటు చేసిన రెండు కేంద్రాల్లో ఐకే 1ఏ కాన్ఫరెన్స్ హాలులో 664 గాను 595 మంది ఓటుహక్కు వినియోగించుకోగా ఐకే1ఏ క్యాంటీన్‌లో ఏర్పాటు చేసిన కేంద్రంలో 553 గాను 516 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

ఆర్కేపీ ఓసీపీలో..

రామకృష్ణాపూర్, డిసెంబర్ 27: రామకృష్ణాపూర్‌లో ఆర్కేపీ ఓసీపీలో మొత్తం 471 మంది కార్మికులకు గాను 454 మంది కార్మికులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. సింగరేణి ఏరియా దవాఖాన పోలింగ్ కేంద్రంలో 158 మందికి గాను 150 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు.

బెల్లంపల్లిలో..

బెల్లంపల్లి, డిసెంబర్ 27: బెల్లంపల్లి ఏరియా లోని సింగరేణి ఏరియా దవాఖానలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 94.9 శాతం ఓటింగ్ నమోదైంది. 78 మంది కార్మికులకు గాను 74 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. మందమర్రి ఏరియాలోని శాంతిఖని గనిలో 461 ఓట్లకు గాను 439 మంది ఓటు వేయగా 95.228 ఓటింగ్ శాతం నమోదైంది. చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ శాంతిఖని క్యాంటిన్‌లో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు.

ధాన్యం క్వాలిటీని పరిశీలించిన అధికారులు

ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎఫ్‌సీఐ క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శ్రీనివాస్

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 27 : జిల్లాలోని జైపూర్, భీమారం, చెన్నూర్ మండలాల్లోని పలు పీఏసీఎస్, డీఆర్డీఏ, డీసీఎంఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎఫ్‌సీఐ మేనేజర్ (క్వాలిటీ కంట్రోల్) శ్రీనివాస్ తనిఖీ చేశారు. కేంద్రాల్లో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేస్తున్న ధాన్యం క్వాలిటీ, మాయిశ్చర్, తాలు, తప్పా తదితర అంశాలపై పరిశీలించారు. రైతులకు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. మేనేజర్ వెంట సివిల్ సప్లయ్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మహిపాల్ సింగ్, డీఆర్‌పీ రామస్వామి తదితరులు ఉన్నారు.

మంత్రికి మున్సిపల్ కార్మికుల వినతి

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 27: మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్కకు తెలంగాణ మున్సిపాలిటీ కాంట్రాక్టు కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. బుధవారం ఉదయం మంచిర్యాలలోని చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి నివాసానికి వచ్చిన మంత్రి సీతక్కను కలిసి వినతి పత్రం అందించారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు సుదమల్ల హరికృష్ణ, జిల్లా అధ్యక్షుడు మాడుగుల నవీన్, నాయకులు సత్తయ్య, రాయలింగు, కోకిల సది, అశోక్, భూమేశ్, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని మంత్రికి వినతి

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 27: సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కకు సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. సమస్యల పరిష్కారానికి మంత్రి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోషమల్లు, మాడుగుల శంకర్, యాదగిరి, అప్పారావు, మోతె శేఖర్, గద్దల శంకర్, శోభ, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 27 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో భిక్షాటన చేస్తూ జీవనం గడుపుతున్న వృద్ధులకు మంచిర్యాల ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మంచిర్యాల పట్టణంలోని మాతా శిశు దవాఖానలో రైల్వే స్టేషన్, బస్ స్టేషన్ వద్ద ఉన్న వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎండీ రజాక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్ ఫ్యాన్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ, పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో ప్రతిభ

బహుమతులు సాధించిన విద్యార్థులతో పాఠశాల చైర్మన్ శ్రీధర్

సీసీసీ నస్పూర్, డిసెంబర్ 27: సీసీసీ నస్పూర్ సాధన గ్రీన్ కిడ్స్ పాఠశాల విద్యార్థులు 24న పెద్దపల్లిలో రాష్ట్ర స్థాయి కరాటే కుంగ్ ఫూ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చారు. టీం కటాస్ విభాగంలో అమిత్, రుషితేవర్మ, వినూత్న ప్రథమ స్థానంలో విజయం సాధించగా, శ్రీవాత్సవ్, రిత్విక్, సమన్వి ద్వితీయ స్థానాల్లో, సాత్విక్, సాయిఉజ్వల్, రిషిత తృతీయ స్థా నాల్లో గెలుపొందారు. వీరిని పాఠశాల చైర్మన్ పెంచాల శ్రీధర్, క్యాంపస్ ఇన్‌చార్జి నరేశ్, కరాటే మాస్టర్ రంగ రమేశ్ అభినందించారు.

పేదలకు మెరుగైన వైద్య సేవలు

● ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

చెన్నూర్, డిసెంబర్ 27: పేదలకు ప్రభుత్వ దవాఖానలో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే జీ వివేక్ వెంకటస్వామి తెలిపారు. చెన్నూర్‌లోని ప్రభుత్వ దవాఖానలో బుధవారం డయాలసిస్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం దవాఖానలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని దవాఖాన వైద్యులు, సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ సత్యనారాయణ, పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

తాండూర్, డిసెంబర్ 27 : హరినామస్మరణతో తాండూర్ ఐబీ గ్రామంలో భక్తాంజనేయ స్వామి ఆలయ సముదాయంలోని అయ్యప్ప గుడిలో మంగళవారం రాత్రి అయ్యప్ప భక్తులు ఘనంగా నిర్వహించారు. భాస్కరశర్మ గురుస్వామి, కిరణ్‌శర్మ గురుస్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అల్పాహారం వితరణ చేశారు.

అల్ఫోర్స్ మ్యాథ్స్ ఒలంపియాడ్ టాపర్స్‌కు సన్మానం

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 27 : ఒలంపియాడ్‌లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన విద్యార్థులను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి బుధవారం ఘనంగా సన్మానించారు. శ్రీనివాస రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకొని అద్భుతాలు సృష్టించాలని కోరారు. మంచిర్యాల జోన్‌లో నిర్వహించిన ఈ ఒలంపియాడ్‌లో పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారన్నారు. ఈ సందర్భంగా ప్రథమ బహుమతి సాధించిన వారికి రూ.5 వేలు, ద్వితీయ బహుమతి రూ.3 వేలు, తృతీయ బహుమతి రూ.2 వేల నగదు పారితోషికం పాటు సర్టిఫికెట్ ఆఫ్ ఎక్సలెన్స్, జ్ఞాపికలను పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు.

ప్రతిభ కనబర్చిన వారు వీరే...

ఒలంపియాడ్‌లో 6వ తరగతి నుంచి కీర్తి సహస్ర ప్రథమ, బీ కావేరీ ద్వితీయ, కే సుహాన్ తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్ రెడ్డి వెల్లడించారు. ఏడవ తరగతి నుంచి కే అమూల్య, కే నక్షత్ర, ఎండీ షద్మ అమ్జాద్, ఎనిమిదవ తరగతి నుంచి ఆలీనా నాజ్, సయ్యద్ మిస్బా ఫాతీమా, ఎం మనురాజ్, తొమ్మిదో తరగతి నుంచి బీ మనోజ్ఞ, ఎస్ రసజ్ఞ, బీ సంజనా సౌమ్య, పదవ తరగతి నుంచి కే నాగచైతన్య, ముజాఫర్ అహ్మద్ ఖాన్, జీ ప్రణవి మొదటి మూడు స్థానాల్లో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ ఫారెస్ట్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలిగా లాల్‌బాయి

లాల్‌బాయి

జన్నారం, డిసెంబర్ 27 : జన్నారం డివిజన్ తాళ్లపేట్ రేంజ్ మహ్మదాబాద్ బీట్ ఆఫీసర్ లాల్‌బాయి మంచిర్యాలలో బుధవారం నిర్వహించిన సమావేశంలో జూనియర్ ఫారెస్ట్ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు లాల్‌బాయి ఎన్నికైంది. ఆమె ఎన్నికపై అటవీశాఖ అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

వనవాసీ కల్యాణ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం

బెల్లంపల్లి, డిసెంబర్ 27: రాంజీ గోండు విద్యార్థి నిలయంలో మంగళవారం రాత్రి బాలా సాహెబ్ దేశ్‌పాండే జన్మదినాన్ని పురస్కరించుకుని వనవాసీ కల్యాణ పరిషత్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాంజీగోండు విద్యార్థి నిలయం అధ్యక్షుడు కొడిప్యాక విద్యాసాగర్, కోశాధికారి సూరం లక్ష్మీనారాయణ, సభ్యులు ప్రభాకర్‌రెడ్డి, రాచకొండ విజయలక్ష్మి, దామెర కుమారస్వామి, సరస్వతీ విద్యాపీఠం మంచిర్యాల విభాగ్ అకాడమీ ఇన్‌చార్జి పూదరి సత్యనారాయణ, శిశుమందిర్ పాఠశాల హెచ్ఎం జుమ్మిడి నగేశ్, ఆచార్యులు సాయికుమార్, కోవ లక్ష్మణ్, నవ్య, సూరం లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన సభలకు ఏర్పాట్లు పూర్తి

మంచిర్యాలటౌన్, డిసెంబర్ 27: మంచిర్యాల మున్సిపాలిటీ పరిధిలోని 36 వార్డుల్లో ఈనెల 28 నుంచి జనవరి ఆరో తేదీవరకు ఆరు గ్యారెంటీలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజలనుంచి స్వీకరించనున్నారు. ఇందుకోసం 36 వార్డుల్లోని ప్రధాన కూడళ్లు, ప్రభుత్వ పాఠశాలలు, ఆలయాల వద్ద కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించేందుకు వారం పాటు అధికారులు, సిబ్బంది ఈ కౌంటర్లలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటలనుంచి సాయంత్రం ఆరుగంటల వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఒక్కో వార్డుకు దరఖాస్తుల స్వీకరణకు ఒక వార్డు ఆఫీసర్, ముగ్గురు సిబ్బందిని నియమించారు. ఆరు వార్డులకు కలిపి ఒక సూపర్‌వైజర్‌ను నియమించారు. 36 వార్డులకు కలిపి తొమ్మిది మంది స్పెషల్ ఆఫీసర్లను నియమించారు. వార్డు ఆఫీసర్లు తమకు కేటాయించిన వార్డు కౌన్సిలర్‌కు సమాచారం ఇస్తూ దరఖాస్తులు అందించేందుకు వచ్చే స్త్రీలు, పురుషులు దివ్యాంగుల వారీగా మూడు లైన్లను ఏర్పాటు చేసి వారినుంచి దరఖాస్తులు స్వీకరిస్తారు. ఆరు గ్యారెంటీలు కాకుండా ఇతర అంశాలపై వచ్చే దరఖాస్తులను ప్రత్యేక కౌంటర్‌లో స్వీకరిస్తారు. దరఖాస్తుల స్వీకరణ జరిగే ప్రాంతాల్లో టెంట్లు, టేబుళ్లు, కుర్చీలు, తాగునీటి వసతిని ఏర్పాటు చేస్తారు. బుధవారం సాయంత్రం మంచిర్యాల మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణపై మున్సిపల్ కమిషనర్ ఏ మారుతీ ప్రసాద్ సూచనలు చేశారు.



తాండూర్ : మాట్లాడుతున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్

తాండూర్‌లో..

తాండూర్, డిసెంబర్ 27 : 28న టీం-1 బోయపల్లి, టీం-2 రాజీవ్‌నగర్, 29న టీం-1 తాండూర్, టీం-2 అచ్చలాపూర్, 30న టీం-1 రేచిని, టీం-2 మాదారం త్రీ ఇంక్లైన్, 2024 జనవరి 2న టీం-1 కిష్టంపేట్, టీం-2 మాదారం, 3న టీం-1 కొత్తపల్లి, టీం-2 కాసిపేట, 4న టీం-1 నర్సాపూర్, టీం-2 చౌటపల్లి, 5న టీం-1 నీలాయిపల్లి, టీం-2 గోపాల్‌నగర్, 6న ద్వారకాపూర్ గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

అధికారులకు అవగాహన

ప్రజాపాలన గ్రామసభలకు సంబంధించి తాండూర ప్రత్యేక అధికారి గజానంద్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, తహసీల్దార్ రోహిత్ దేశ్‌పాండే ఆధ్వర్యంలో బుధవారం అధికారులకు అవగాహన కల్పించారు.

దండేపల్లిలో..

దండేపల్లి, డిసెంబర్ 27: ఈ నెల 28న రెబ్బెన్‌పెల్లి, ధర్మరావుపేట, నంబాల, మేదరిపేట, 29న చింతపెల్లి, మాకులపేట, చెల్కగూడ, లింగాపూర్, 30న దండేపల్లి, మామిడిపెల్లి, కర్ణపేట, కొత్తమామిడిపల్లి, 2న వెల్గనూర్, అల్లీపూర్, కాసిపేట, గుడిరేవు, 3న ముత్యంపేట, తాళ్లపేట, కొర్విచెల్మ, రాజుగూడ, 4న కన్నెపల్లి, నాగసముద్రం, గూడెం, లక్ష్మీకాంతాపూర్, 5న నెల్కివెంకటాపూర్, పెద్దపేట, తానిమడుగు, ద్వారక, 6న నర్సాపూర్, కొండాపూర్, వందూర్ గూడ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో మల్లేశ్ తెలిపారు.

మంచిర్యాలలో..

మంచిర్యాల అర్బన్, డిసెంబర్ 27 : ఈ నెల 28వ తేదీ నుంచి 2024, జనవరి 6వ తేదీ వరకు జరుగనున్న ప్రజాపాలన సభలను విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మండలాలకు జిల్లా స్థాయి అధికారులను ప్రత్యేకాధికారులను నియమించారు. మంచిర్యాల డివిజన్‌లోని జన్నారం మండలానికి మధుసూదన్(ఈఈ ఎంబీ), దండేపల్లికి ఎం స్వామి రెడ్డి (డీపీఆర్ఈ మంచిర్యాల), హాజీపూర్‌కు పీ రవీందర్ రెడ్డి (ఎస్సీ డీవో మంచిర్యాల), మందమర్రికి జీ సత్యం (సీపీవో, మంచిర్యాల), జైపూర్‌కుకు రమేశ్ (డీవీఏహెచ్, మంచిర్యాల), భీమారానికి కే చిన్నయ్య (డీడబ్ల్యూవో, మంచిర్యాల), చెన్నూర్‌కు రాజేశ్వరి (డీఎండబ్ల్యూవో, మంచిర్యాల), కోటపల్లికి వీ నర్సింహచారి (ఈఈ ఆర్అండ్‌బీ, మంచిర్యాల)ను స్పెషల్ ఆఫీసర్లుగా నియమించారు. బెల్లంపల్లి డివిజన్‌లోని కాసిపేట మండలానికి ఎం గంగారాం(డీటీడీవో, మంచిర్యాల), బెల్లంపల్లికి సీహెచ్ దుర్గాప్రసాద్ (ఎస్సీ కార్పొరేషన్ ఈడీ, మంచిర్యాల), తాండూరుకు వై గజానంద్(డీఎంవో, మంచిర్యాల), భీమినికి దత్తారావు(ఏపీడీ డీఆర్డీఏ, మంచిర్యాల), కన్నెపల్లికి యాదయ్య (డీఈవో, మంచిర్యాల), నెన్నెలకు సిడాం దత్తు (స్పెషల్ డిప్యూటీ కలెక్టర్), వేమనపల్లికి వీ ఉదయ్ కుమార్ (డీహెచ్ఎస్‌వో, మంచిర్యాల)ను నియమించారు.

బెల్లంపల్లి మండలంలో..

బెల్లంపల్లిరూరల్, డిసెంబర్ 27: ఈ నెల 28న అంకుశం, బుచ్చయ్యపల్లి, గురిజాల, దుగినేపల్లి, 29 న బూదాకుర్దు, లింగాపూర్, మాలగురిజాల, లంబాడీతండా, 30 న పాతబెల్లంపల్లి, చంద్రవెల్లి, బూదాకలన్, ఆకెనపల్లి, జనవరి 2న పెర్కపల్లి, సోమగూడెం, జనవరి 3న బట్వాన్‌పల్లి, చాకెపల్లి, కన్నాలలో సభలను నిర్వహించనున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న కమిషనర్ మారుతీప్రసాద్

పాల్గొన్న మున్సిపల్, మెప్మా సిబ్బంది, అంగన్‌వాడీలు

నెన్నెలలో..

నెన్నెల, డిసెంబర్ 27 : ప్రజా పాలన గ్రామ సభల్లో ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని మండల ప్రత్యేక అధికారి సిడాం దత్తు అధికారులను ఆదేశించారు. నెన్నెల మండల పరిషత్‌లో అధికారులు, సిబ్బందికి అవగాహన నిర్వహించారు.

మందమర్రి పట్టణంలో..

మందమర్రి, డిసెంబర్ 27: మందమర్రి మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన సభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రాజు తెలిపారు.

చెన్నూర్ పట్టణంలో..

చెన్నూర్ టౌన్, డిసెంబర్ 27 : మండలంలోని గ్రామాల్లో గురువారం నుంచి గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో టీ.శ్రీనివాస్ పేర్కొన్నారు. మహిళలు, పురుషులకు వేర్వేరుగా కౌంటర్లు ఉంటాయని పేర్కొన్నారు.

నేటి నుంచి ప్రజాపాలన గ్రామసభలు

వేమనపల్లి, డిసెంబర్ 27 : ఈ నెల 28న కల్లెంపల్లి, సుంపుటం గ్రామాల్లో, 29న ముల్కలపేట, జిల్లెడ, 30న నీల్వాయి, కేతనపల్లి, జనవరి 2న వేమనపల్లి, రాజారాం, 3న గొర్లపల్లి, బుయ్యారం, 4న చామనపల్లి, సూరారం, 5న నాగారం, దస్నాపూర్‌లో గ్రామసభలు నిర్వహించనున్నట్లు మండల ప్రత్యేకాధికారి ఉదయ్‌కుమార్ తెలిపారు. ప్రజా పాలన గ్రామసభలను విజయవంతం చేయాలని జిల్లా హార్టికల్చర్ అధికారి, మండల ప్రత్యేకాధికారి ఉదయ్‌కుమార్ కోరారు. వేమనపల్లి మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించి అవగాహన కల్పించారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

మంచిర్యాల ఏసీసీ, డిసెంబర్ 27 : లయన్స్ క్లబ్ మంచిర్యాల ఆధ్వర్యంలో బుధవారం మాతా శిశు హాస్పిటల్‌లో దాదాపు 200 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాలాజీ, జిల్లా నాయకులు సిరిపురం శ్రీనివాస్, కార్యదర్శి పీ వెంకటేశ్వర్లు, కోశాధికారి కే.రామస్వామి, ఉపాధ్యక్షుడు బాల్ మోహన్, రీజియన్ చైర్మన్ డా.సుగుణాకర్ రెడ్డి, సీ.సంపత్, కే.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

యువతి మౌన పోరాటం

హాజీపూర్, డిసెంబర్ 27 : మండలంలోని దొనబండ గ్రామంలో బుధవారం తాళ్లపెల్లి భవానీ అదే గ్రామానికి చెందిన ఎండీ సమీర్ ఇంటి ఎదుట తనను పెండ్లి చేసుకోవాలని మౌన పోరాటం చేపట్టింది. వివరాల్లోకి వెళ్తే దొనబండ గ్రామానికి చెందిన సమీర్ ఎంబీఏ పూర్తి చేసి హైదరాబాద్‌లో ఉంటున్నాడు. అదే గ్రామానికి చెందిన భవానీ ఇంటర్ పూర్తి చేసి ఉన్నత చదువుల కోసం హైదరాబాద్‌కు వెళ్లింది. గ్రామానికి చెందిన సమీర్‌తో పరిచయం కాస్త ప్రేమగా మారింది. హైదరాబాద్‌లోని ఓ ఇంట్లో వీరు దాదాపు ఏడాది పాటు కలిసి ఉన్నారు. ఇటీవల దొనబండ గ్రామానికి వచ్చారు. తనను పెండ్లి చేసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం సాయంత్రం సమీర్ ఇంటి ఎదుట భవానీ మౌన పోరాటానికి దిగింది. హాజీపూర్ ఎస్ఐ నరేశ్‌కుమార్ సంఘటనా స్థలానికి చేరుకొని యువతితో మాట్లాడారు. ఫిర్యాదు చేస్తే కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఫిర్యాదు ఇవ్వబోనని, కానీ సమీర్‌తో పెళ్లి చేయాలని కోరింది. సమీర్‌ను పోలీసులు విచారించగా తాను జైలుకు వెళ్లేందుకైనా సిద్ధమని పెండ్లి చేసుకోలేనని తేల్చి చెప్పారన్నారు. బుధవారం రాత్రి వరకు యువతి మౌన పోరాటం కొనసాగిస్తుంది.